ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 20 జనవరి , 2026 | పేజీలు : 06


## లక్నో నగరాన్ని సందర్శించిన మండలి చైర్మన్ గుత్తా



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పియస్ బి.యాదగిరి, మండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహాచార్యులు సోమవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో సిటీలో పర్యటించారు. 86 వ ఆల్ ఇండి యా ప్రెసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సీ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు తెలంగాణ లేజిస్లేచర్ బృదం ఆదివారం లక్నో సిటీకి చేరుకున్నారు. స్టడీటూర్‌లో భాగంగా లక్నో నగ రంలోని ప్రసిద్ధ ప్రాంతాలు అయిన బార ఇమాం బార , బుల్ బులయియా, చోట ఇమాం బార, క్లాక్‌టవర్‌లను సందర్శించారు.

# జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు పరిపాలన అనుమతి



**ప్రజాపక్షం/పాలకవీడు :** జాన్‌పహాడ్ గ్రామంలోని జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు ప్రభుత్వ పరిపాలన అనుమతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం అధికారికంగా వెల్లడించారు. జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణతోపాటు ఆర్ 9 మరమ్మత్తులకు, ఎన్‌ఎస్‌ఎల్‌బిసి లైనింగ్ తదితర పనులకు, హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల పరిధిలోకి వచ్చే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పునరుద్ధరణ పనులకు కూడా అనుమతులు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిన్నిటికి నీటిపారుదల శాఖ సవరించిన అంచనాకు ఆదివారం సాయంత్రం భూపాల్‌పల్లి జిల్లా మేడారంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదించినట్లు స్పష్టం చేశారు. ఐదు ప్రాజెక్టుల నిర్మాణానికి గాను గతంలో రూ.447 కోట్లతో ప్రణాళికలు రూపొందించగా కాలక్రమంలో పెరిగిన ఆయకట్టుకు అనుగుణంగా ఆ మొత్తం రూ.628.78 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ మొ త్తం ప్రాజెక్టులు అయితే 1,58, 300 ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందుతుందని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి రూపొందించి ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు లభించడం సంతృప్తినిచ్చిందని ఆయ న చెప్పారు. రైతాంగం కల సాకారం చేయాలన్నదే తన పరితపన అని అందుకు తగ్గట్లుగా పురోగతి సాధించడం ఆనందంగా ఉందన్నారు. వాస్తవానికి రూ.173 కోట్ల అంచనాలతో 5,650 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు ఉద్దేశించబడిన జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకానికి 2022లో ప్రణాళికలు రూపొందించమని అయితే ఆయకట్టును 10వేల ఎకరాలకు విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు రావడంతో రైతాంగం ఆకాంక్ష మేరకు రూ.173 కోట్ల అంచనా వ్యయాన్ని రూ.292.98 కోట్లకు పెంచాల్సి వచ్చిందని చెప్పారు. జాన్‌పహాడ్ బ్రాంచ్ కెనాల్ మొదట అనుకున్నట్లుగా 19.90 కిలోమీటర్ వద్ద నీటిని ఎత్తిపోతల ద్వారా టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో సాగునీటి కొరతతో ఇబ్బందిపడుతున్న జానపహాడ్, ఆలింగాపురం, బొత్తలపాలెం, కోమటికుంట, గుండ్ల పహాడ్, గుండెబోయిన గూడెం, మిగడంపాడు తండ, చెరువు తండ, రాజిహ్వాపురం గ్రామాలకు చెందిన 5,650 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఆరు చిన్ననీటి పారుదల ట్యాంక్‌లకు ప్రయోజనం జరిగేదని వివరించారు. ఇప్పటికే పంపుహౌజ్ నిర్మాణంతోపాటు ప్రెషర్ మెయిన్ లేఅవుట్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని 2026 ఖరీఫ్ నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.



## మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/చిట్యాల:** రాష్ట్రంలోని కోటి మంది మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో భాగంగా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని 122 సంఘాలకు మంజూరైన వడ్డీలేని ఋణాల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాలు సమష్టిగా లాభాపేతమైన వ్యాపారాలను నెలకొల్పి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అన్నారు. అలాంటి వ్యాపారాలు నెలకొల్పడానికి మున్సిపల్ అధికారులు సంఘాల వారికి సహకరించాలన్నారు. చిట్యాల పట్టణంలో ఒక పెట్రోల్ బంక్, రైస్ మిల్లు ఏర్పాటు చేస్తే వారికి ప్రభుత్వం కావల్సిన భూమిని, ఋణాలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాసు, పందిరి శ్రీనివాసులు, మారగోని అంజనేయులు, జడల చినమల్లయ్య, పిశాటి భీష్మారెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈ సంవత్సరం జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ ముఖ్య అతిథి సందేశానికి శాఖల అభివృద్ధి కార్యక్రమాల నివేధికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని జిల్లాస్థాయి కార్యక్రమం ప్రారంభానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లాస్థాయి కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించా రు.



## గ్రామ సర్పంచ్‌లు ప్రజలకు మెరుగైన పాలన



### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ప్రజలకు మెరుగైన పాలన అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ లకు ఉద్దేశించి సోమవారం నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో జ్యోతి వెలిగించి ప్రారంభించారు.మొదటి బ్యాచ్ లో శిక్షణను నల్లగొండ,నకిరేకల్ నియోజకవర్గాలలోని మండలాలు,అలాగే తుంగతుర్తి నియోజకవర్గం లోని శాలిగౌరారం మండల సర్పంచ్ లకు 5 రోజులపాటు ఇవ్వనున్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు సర్పంచులకు కల్పించిన ఒక గొప్ప అవకాశం అని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు తీర్చడంలో,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచులది కీలకపాత్ర అని అన్నారు. 5 రోజుల శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచులు మంచి నడవడికతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి దక్కిన పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్, హైదరాబాద్ ట్రైనింగ్ సెంటర్ హెడ్ డి. రాఘవేంద్ర రావు, డిపిఓ శంకర్ నాయక్, జెడ్పి సీఈవో శ్రీనివాస రావు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,విశ్రాంత ఐఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ ఉన్నారు.

## ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ చెక్ పవర్‌ని రద్దు చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో మల్లారెడ్డిపల్లి గ్రామ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఇందులో సర్పంచ్‌గా నల్ల సుమతి రఘుమారెడ్డితో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులను ఆ గ్రామం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ వార్డు సభ్యులలో బైకాని రాములును ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ పై పోలీస్ కేసు, రిమాండ్ ఉన్నందున జాయింట్ చెక్ పవర్ కోసం ఈ స్థానంలో మరో వార్డ్ సభ్యున్ని ఎన్నకొని ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సోమవారం సర్పంచ్ అధ్యక్షతన అత్యవసర ప్రత్యేక సమావేశం నిర్వహించి జాయింట్ చెక్ పవర్ కోసం సర్పంచ్, వార్డ్ సభ్యులు ఎరుకల కృష్ణయ్యను ప్రతిపాదించి ఏకగ్రీవంగా తీర్మానించారు. కాగా బైకాని రాములు స్పందిస్తూ రాజకీయకక్షతో కొంతమంది నన్ను అస్థిరపరచటానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా చెక్ పవర్ రద్దు చేయడం సరికాదని, ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.





## పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకవీడు:** త్వరలో జరగబోయే జాన్పహడ్ దర్గా ఉర్సు సందర్భంగా భారీ నీటిపారుదలశాఖ, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన పలు అభివృద్ధి నిధులతో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్‌వి సుబ్బారావు, సర్పంచ్ భూక్య చరణ్ సింగ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతోనే గతంలో కోట్ల రూపాయల నిధులతో దర్గా వద్ద అభివృద్ధి చేశామని, ఇప్పుడుమంత్రి మంజూరు చేసిన పలు అభివృద్ధి నిధులతోనే పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి భూక్యాగోపాల్, మాజీ జడ్పిటిసి మాలోతు మోతిలాల్, సర్పంచ్‌లు నీమానాయక్, కవితకిరణ్, సైదానాయక్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ పాల్గొన్నారు.

## సిఎం కప్ 2026 రెండో విడత క్రీడాపోటీల ప్రచార ర్యాలీ



**ప్రజాపక్షం/పాలకవీడు:** సిఎం కప్ 2026 రెండో విడత క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించుటకు పాలకవీడు మండల కేంద్రంలో ప్రచార ర్యాలీని సోమవారం మండల విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి, మండలస్థాయి, నియోజకవర్గ, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 20 నుండి ఫిబ్రవవరి 23వ తేదీ వరకు కొనసాగుతాయని, పోటీల్లో పాల్గొనదలిచిన యువత ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మండలస్థాయి పోటీలు 28వ నుండి 31వ తేదీ వరకు క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సైదాను సన్మానించిన మండల విద్యాధికారి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీగా నియామకమైన మండల పరిధిలోని లచ్చాతండాకు చెందిన సైదా ను మండల విద్యాశాఖ పక్షాన గౌరవ మండల విద్యాధికారి చత్రునాయక్ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సైదా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం టిఎస్‌యూటిఎఫ్ గరిడేపల్లి మండల నాయకులు సన్మానించారు. జి.వెంకటరెడ్డి, సంఘం జిల్లా కార్యదర్శి బాలసైదిరెడ్డి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ ఆర్.రవీందర్, సిఆర్‌పి లు రామకృష్ణ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఫిర్యాదుదారుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీసు అధికారులు జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను తెలుసుకుని పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్విస్టిగేషన్ చేయాలని అధికారులకు తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులు సామాజిక అంశాల పట్ల అవగాహన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థులు సామాజిక అంశాలపట్ల అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని జయ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది మరణిస్తున్నారని అన్నారు. దేశరక్షణలో చనిపోయే వారి కంటే రోడ్డు ప్రమాదంలో మరణించిన వారు ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత




**ప్రజాపక్షం/మోతె :** బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని నేరేడువాయి సర్పంచ్ దారమళ్ళ గోవర్ధన్ అన్నారు. సోమవారం మండలంలోని నేరేడువాయి గ్రామాలలో జరిగిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహల నిర్మూలన అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్ మాట్లాడారు. గ్రామాలలో నేటికి చదువు లేక చట్టాలపైన అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాలలో చిన్న పిల్లలకు పెళ్ళి చేయడంతో మానసిక వికాసం, శారీరక ధృడత్వం ఉండదని జబ్బుల బారిన పడి కుటుంబం చిన్నాభిన్నం అవుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం వీధినపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి కోఆర్డినేటర్ గుద్దేటి వెంకన్న, పిఎల్‌విలు పల్లెల లక్ష్మణ్, ఎస్ కృష్ణవేణి, గట్టిగుండ్ల రాము, గ్రామ ఉపసర్పంచ్ సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక





**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీల నుండి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికే రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని అన్నారు.

**ఓటమిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ దాడులు:**

ఓటమిని జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని మాధవరం గ్రామంలోని లింగయ్య గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టడం విషయం తెలుసుకున్న ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటనపై తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరమార్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



## అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో గంగా లింగారెడ్డితోపాటు పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లుట్ల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండికత్తి వెంకటేశ్వర్లు, జూలకంటి నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ కార్యదర్శి కావాలి



**ప్రజాపక్షం/మోతె :** పర్మినెంట్ పంచాయితీ కార్యదర్శి కావాలంటూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ టి ఆంజనేయులుకు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు బొడ్డు సాలయ్య, సిపిఎం మోతె గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్‌లు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా ఇంచార్జి కార్యదర్శితో గ్రామ పంచాయితీ ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జి కార్యదర్శి కాకుండా పర్మినెంట్ కార్యదర్శిని మండల కేంద్రానికి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు మెంబర్ దోసపాటి వీరబాబు, జలగం ఆంజనేయులు, ప్రభాకర్, వెంకన్న పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : స్టేట్ బ్యాంక్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ యువకులకు ఎలక్ట్రిక్ హౌస్ వైరింగ్‌లో 30 రోజులపాటు భోజన, వసతి సౌకర్యములతో ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు ఎస్‌బిఐ, ఆర్సెటి డైరెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండి 10వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ యువకులు ఎస్‌బిఐ, ఆర్సెటి రాంనగర్, నల్లగొండ యందు 25.01.2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఇతర వివరాలకు 9701009265ను సంప్రదించాలని సూచించారు.

## బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో నిర్వహించిన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ చేతులు మీదుగా ప్రథమ బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.15,000 అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్ల వెంకటేశం, గొలుసుల ప్రసాద్, గండికోట ప్రతాప్, మహమ్మద్ అజార్ మరియు క్రీడాకారులు, వెంకటేష్, నరేష్, మజీద్, బాలు, మిట్టు, విష్ణు, నవీన్, వంశీ, శివ, బాలాజీ, ఆరిఫ్, చింటూ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గౌడ్

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఉమ్మడి నల్లగొండ జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి రవీందర్ గౌడ్ ఎన్నికైనట్లుగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఎన్నికను బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియమించినట్లుగా పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కుమార్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్‌బాబు, సహకరించిన వారందరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని తిమ్మాపురం జడ్‌పిహెచ్‌ఎస్‌లో 2010/11 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు సోమవారం తిమ్మాపురం పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చైతన్య, రాణి, పద్మజ, రమేష్, వసీఉల్లా, వెంకటరెడ్డి, శ్రీనివాస్, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/రామన్నపేట :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షుడు నకేరకంటి మహేష్ అన్నారు. గ్రామ అధ్యక్షుడిగా నియమితులైన వేళ గ్రామంలో డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను కుల పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.అశోక్, మాజీ సర్పంచ్ వెంకట్ రావు, శ్రీను, ఎర్రోళ్ల నరసింహ, జుంపాల మల్లేష్, తలారి నరసింహ, రాజు, కిరణ్, సురేష్, లింగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## నాలుగు చట్టాలను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** 2005 ప్రకారం ఉపాధిహామీ పనులు కొనసాగించాలని సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సోమవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రేవూరి వంశీ, పిట్ట సీతమ్మ, దామోదర్, పోలేపల్లి బువ్వమ్మ, రెడ్డపంగు కమల, గూడెపు గోపయ్య, టేపయ్య వెంకన్న, జానయ్య, చిలకబత్తిని సుజాత, అరవింద్, కిరీటమ్మ, సోమమ్మ పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని తేర్యాలలో సిపిఐ సీనియర్ నాయకులు పడకంటి చంద్రయ్య అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. విషయం తెలుసుకొని తేర్యాల సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చంద్రయ్య మృత దేహానికి ఎర్ర జెండా కప్పి పూల పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల బిక్షపతి, బొంగు బిక్షపతి, చిన్నం శ్రీశైలం, షెక్ శంషుద్దీన్, మంత్రి కృష్ణమూర్తి, చంద్రయ్య, కుమారులు కిష్టయ్య పాల్గొన్నారు.



# ముచర్ల సత్యనారాయణ జయంతి సభను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** తెలంగాణ తొలి ఉద్యమ బొడ్రాయి ధిక్కార స్వరం ప్రజాకవి వాగ్గేయకారుడు ముచర్ల సత్యనారాయణ జయంతి సభను విజయవంతం చేయాలని శ్రీ కృష్ణా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ అన్నారు. ముచర్ల సత్యనారాయణ జయంతి సభ తెలంగాణ క్రాంతిదళ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఈ 21న నిర్వహించే సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భువనగిరిలో పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పుట్ట వీరేష్ మాట్లాడుతూ తెలంగాణ వాదం పుట్టింది ముచర్ల సత్యనారాయణ ఇంటి నుండే అని అన్నారు. తెలంగాణను ఆంధ్రాలో కలిపితే జరగబోయే నష్టాన్ని ముందే ఊహించి పాటల, కవిత్వాల రూపంలో హెచ్చరించిన మేధావి ముచర్ల సత్యనారాయణ ఆయన ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమ సృష్టి కర్త నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమం సమర్థవంతంగా నడిపిన ధైర్యశాలి తొలి మలి దశల ఉద్యమాలలో ప్రజలను తన పాటల రూపంలో చైతన్యం చేసిన ఇట్టి గొప్ప వ్యక్తి దినమును ప్రభుత్వం ధిక్కార దినంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతిదళ్ నాయకులు జక్కుల మత్స్యగిరి, కదారి ప్రవీణ్ యాదవ్ రాసాల రాజు, పుట్ట కృష్ణ యాదవ్, జక్కుల పొంది, మట్టా వెంకటేష్ గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ కూలీల నోట్లో మట్టి కొట్టేందుకు విబిజి రాంజి పేరుతో కొత్తబిల్లు తెచ్చిందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఆరోపించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆయా సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నల్లాల బావి సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కుల, మత, వర్గ బేధాలు లేకుండా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా ఏకమై పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు గట్టి రాజకీయ సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో మల్లు నాగార్జున్ రెడ్డి, ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కందాల శంకర్ రెడ్డి, కోట గోపి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి కోమటిరెడ్డి పర్యటన



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో భాగంగా మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించనున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టనున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని మంత్రి దర్శించుకుంటారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రెండు అంగన్వాడీ భవనాలను ప్రారంభించడంతో పాటు, గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారు.ఉదయం 11:30 గంటలకు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో, మధ్యాహ్నం 12:30 గంటలకు ఆలేరు మున్సిపాలిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ను ప్రారంభించి, స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారు. 'ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. మంత్రి కోమటిరెడ్డి గారి సహకారంతో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నాం. ఈ అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి.' అని అయిలయ్య పిలుపునిచ్చారు.

# భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ మండల కేంద్రంలో భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు శ్రీ ఆర్‌కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 130వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు బీబీనగర్ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు బిపి, షుగర్, బిఎండి (ఎముకల ధృఢత్వం) మొదలగు పరీక్షలు నిర్వహించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్‌చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. తదనంతరం డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి ప్రారంభించారు.



## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా రమావత్ నీమానాయక్

**ప్రజాపక్షం/పాలకవీడు:** గ్రామాలాభివృద్ధి, సర్పంచుల హక్కు పరిరక్షణ, ప్రజాసేవను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండలంలోని సర్పంచులు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా శూన్యంపాడు గ్రామ సర్పంచ్ నీమానాయక్, మండల ఉపాధ్యక్షులుగా గుడుగుంట్ల పాలెం గ్రామ సర్పంచ్ మునగాల వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శిగా మూసి ఒడ్డుసింగారం సర్పంచ్ గుత్తికొండ భూపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా పెరుమాళ్ల సురేష్, కోశాధికారిగా గుండెబోయినగూడెం గ్రామ సర్పంచ్ యాతం శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గోపాల్‌నాయక్, మాజీ జడ్పిటిసి మోతిలాల్, మార్కెట్ కమిటి చైర్మన్ బెల్లంకొండ నర్సింహారావు, మాజీ ఎంపిటిసిల మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ పాల్గొన్నారు.

## స్ఫూర్తినిచ్చిన గ్రామ వార్డు సభ్యులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండగలమని నీర్నెముల గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని నీర్నెముల గ్రామ 6వ వార్డు మెంబర్ ముత్యాల కిషన్ అన్నారు. సోమవారం 6వ వార్డులో పారిశుధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ముత్యాల కిషన్ మాట్లాడుతూ మన ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని వార్డు మెంబర్ సూచించారు. చెత్తను కాలువల్లోను, రోడ్లపక్కన వేయకుండా పారిశుద్ధ్య కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందించాలన్నారు.

## మిత్రుడు పెండెం రవీందర్ మృతి బాధాకరం




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలకేంద్రంలో ఇటీవల మరణించిన పెండెం రవీందర్ దశదిన కర్మకు ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం జరిగిన దిశదినకర్మ కార్యక్రమానికి సరిపడ సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోట సురేష్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, పెండెం శ్రీనివాస్, అడ్వకేట్ ఐలయ్య, పెండెం పాండు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ఆలేరు నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం యాదగిరిగుట్టలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.




## స్పెషల్ బస్ పేరుతో ప్రయాణికుల జేబులు ఖాళీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్పెషల్ బస్సుల పేరుతో ఆర్టీసీ ప్రయాణీకుల జేబుల గుల్ల చేస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ సోమవారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ఉచిత ప్రయాణం అంటూ మరోపక్క ఈ విధంగా దోచుకోవడం సరికాదన్నారు. పండుగ అయిపోయి రెండు రోజులైనా ఇంకా బస్ చార్జీలు తగ్గించకుండా అదేరీతిన వ్యవహరిస్తున్నారని అన్నారు. మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్‌కు రూ.330 ఉండగా అదనంగా రూ.120 వసూలు చేయడం ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేయడమేనని అన్నారు.

## పరికరాల పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడి పథకం కింద రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణి కార్యక్రమం నేడు స్థానిక రైతువేదికలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌ల చేతులమీదుగా పంపిణి చేయడం జరగుతుందని ఇన్‌చార్జి ఏడీఏ సైదనాయక్ సోమవారం ఏఈవోలతో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. కావునా రైతులందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లక్ష విరాళం అందజేత



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్** : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు తిరుమలగిరి సాగర్ గ్రామ యూత్ కోరిక మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు విరాళం యువతకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,పిట్టల కృష్ణ,పసుపులేటి నరసింహా రావు,మహేశ్వరం రాంబాబు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత అభివృద్ధి



**ప్రజాపక్షం/నకిరేకల్** : స్వయం ఉపాధిని ఆశ్రయిస్తే యువత ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు సమాజంలో స్థిరమైన స్థానంసంపాదించగలరని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.సోమవారం నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిలాద్రి కిచ్చెన్స్ షాపు,మెయిన్ సెంటర్‌లో సందీప్ మొబైల్స్ షాపులను ఆయన ప్రారంభించి యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని,యువత స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ పిఏసిఎస్ చైర్మన్ మాజీ నాగులవంచ వెంకటేశ్వరరావు,పన్నాల రాఘవరెడ్డి,మూరారిశెట్టికృష్ణ మూర్తి,బ్రహ్మంగారి గుడి చైర్మన్ మోపూరిచంద్ర మౌళి,సంకోజు జెజయ్యచారి పాల్గొన్నారు.

# ఐలు అభ్యర్థి మందడపు శ్రీనివాసరావును గెలిపించండి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పనిచేసే మందడం శ్రీనివాసరావు ను ఈనెల 30 న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో ఐలు అభ్యర్థి మందడపు శ్రీనివాసరావు తో కలిసి న్యాయవాదుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు రూ. 10 వేలు ఉపకార వేతనం ఇవ్వాలన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లాలో వివిధ కోర్టులలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులు భర్తీ చేసి అన్ని కోర్టులకు నూతన భవనాలను నిర్మించాలని కోరారు. 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఏలాంటి షరతులు డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐలు సహాయ కార్యదర్శి వై. శ్రీనివాస రావు,జిల్లా కార్యదర్శి అమంతుల శంకరయ్య,కొండ యాదగిరి,బ్రహ్మచారి,తండ వెంకన్న నోముల గోవిందరాజులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు



**ప్రజాపక్షం/నకిరేకల్** : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ హెచ్చరించారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.పరిపాలన చేతగాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసమే కేసీఆర్ ను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ దిమ్మల జోలికి,పార్టీ కార్యకర్తల జోలికి వస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కొండ జానయ్య గౌడ్, సిలువేరు ప్రభాకర్, ఊట్కూరు ఏడు కొండలు, గుండాల మల్లేష్ గౌడ్, చెరుకు వెంకటాద్రి,ఒంటెపాక సుందర్,యాతాకుల సోమయ్య, చింతమల్ల శ్రీను, చేగోని శంకర్ పాల్గొన్నారు.

# ఐక్యంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం పోరాడుదాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఐక్యంగా చేనేత కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం పోరాడుదామని చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పోచంపల్లి చేనేత టై అండ్ డై చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ అధ్యక్షతన 48వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు ఐక్యంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలనీ పరిశ్రమను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అందరూ కలిసి పోరాటం చేయాలని అన్నారు. మన సమస్యలను పరిష్కరించాలంటే మనం వెళ్ళటం కంటే మంత్రులే మన దగ్గరకు వచ్చేలా చేసి పరిష్కరించుకోవాలని సంఘటితంగా పోరాడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. టీం లాగా వెళ్ళి పోరాడమని పిలుపునిచ్చారు. మాజీ అధ్యక్షులు భారత లవ్ కుమార్ మాట్లాడుతూ కార్యవర్గ సహకారంతో చేనేత అభివృద్ధికి సంక్షేమం శక్తి వంచన లేకుండా కృషి చేశామని తెలిపారు. చాలా సంవత్సరాలు తనకు మద్దతు తెలిపి చేనేత కార్మికులు తన పక్షాన నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏకగ్రీవంగా టై అండ్ డై అధ్యక్షులుగా కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఈపూరీ ముత్యాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, సహకార సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, రాష్ట్ర బిజెపి నాయకులు ఎన్ఎం శివకుమార్, మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, మహాజన సంఘం ఉపాధ్యక్షులు అంక మురళి పాల్గొన్నారు.



## పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ రైతులకు సూచించారు. సోమవారం చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరాన్ని, దూడలకు నట్టల నివారణ మందుల పంపిణిని పశువైద్యాధికారి నాగయ్యతో కలిసి ప్రారంభించారు. పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ, వీర్యం గురించి పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని డా. నాగయ్య అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం జ్యోతిరవి, వార్డు సభ్యులు భూతరాజు లక్ష్మయ్య, కూర దేవేందర్, గోపాల మిత్ర భూతరాజు సైదులు, పంది వెంకటయ్య, పద్మ, రైతులు అయోధ్య, గోవర్ధన్, రమేష్, యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చేతుల మీదుగా అన్నప్రాసన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వడ్డరి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ పాఠశాల నూతన భవన నిర్మాణం పనులు ప్రారంభించామని త్వరలోనే పనులు పూర్తి చేసి పాఠశాలను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పండుగ ఉపేందర్, తల్లితండ్రులు, చిన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు సునిత, ఆశాలు కలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల భారతీయ జనతాపార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతు భరోసా కౌలు రైతులను ఆదుకుంటామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల ఖాతాలలో డబ్బులు జమచేయలేదని, ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సినియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి సోమ నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు సురేష్, చంద్రశేఖర్, మండల కార్యదర్శి కృష్ణ, సినియర్ నాయకులు బాలయ్య, సోమయ్య, సాయి, ఉపేందర్ పాల్గొన్నారు.

## వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మునిసిపాలిటి, నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం మెప్మా పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 286 సంఘాలకు 95లక్షల 50వేల 842రూపాలయ చెక్కును పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కమిషనర్ సుదర్శన్, మాజీ కౌన్సిలర్ భూదేవి, ఏఈ రాజు, టిఎంసి జగమంతు, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు జాగృతి, ఆర్పిలు, ఓబి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 500 మంది పొదుపు సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.





## ఉపాధ్యాయుల మృతి బాధాకరం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయులు కల్పన, గీత రెడ్డి మృతి చెందడం బాధాకరం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇంటెలిజెన్స్‌గా పనిచేస్తున్న రఘుపతిరెడ్డి సతీమణి ప్రధానోపాధ్యాయురాలు గీత మృతదేహాన్ని సోమవారం నల్లగొండ పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యం చెప్పారు.

## జూలకంటి పరామర్శ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన పెయింటర్ కలమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సుందర్‌నగర్‌కు చేరుకొని కలమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన కలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశా రు. ఆయన వెంట జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి మందరాజు, అధ్యక్షుడు ఎస్‌కె.పాషా, గోవర్ధన్‌రెడ్డి, రాంబాబు, గౌస్, రాంబాబు, జాని, ఎల్లమ్మ, కనకమ్మ, వెంకటమ్మ, బిఎం.నాయుడు ఉన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

ప్రజాపక్షం/బొమ్మలరామారం : తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మలరామారం ఆర్‌ఐ కొండం వెంకట్ రెడ్డిని సోమవారం బొమ్మలరామారం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల రెవెన్యూ ఉద్యోగస్తులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు ధీరావత్ దశరథ నాయక్, కార్యవర్గ సభ్యులు తాడెం ఆంజనేయులు బేతాళ శ్రీనివాసులు, దోకురి జంగయ్య, శివకుమార్, తాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించడం పట్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించడం అన్యాయమన్నారు. బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో



వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకొని వదిలేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, కోటయ్య, వెంకన్న, బలరాం, సోయల్, శివయ్య, కిరణ్, కిషన్, విజయ్, సతీష్, శ్రీకాంత్, కృష్ణ, శివయ్య, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

## ఈనెల 30న ఎన్‌జి కళాశాలలో జాతీయ సదస్సు



ప్రజాపక్షం/నలగొండ టౌన్: ఈనెల 30న నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా వికాసం వివిధ వైఖరులుపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు అకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్,తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ వెల్లండి శ్రీధర్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషా పరిణామ క్రమం, ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక డిజిటల్ యుగం వరకు భాషలో వచ్చిన మార్పులు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో తెలుగు భాష ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్యులు,భాషా వేత్తలు, ప్రముఖ సాహితీవేత్తలు, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొని ప్రధానంగా సాంకేతిక రంగంలో తెలుగు అంటే కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు కృత్రిమ మేధ యుగంలో తెలుగు భాషా వినియోగం గురించి పత్ర సమర్పణ చేయనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్, మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్,పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. మునిస్వామి,అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజంట అవయవదాన,నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలు అందజేత

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని పద్మావతి కాలనీ ఉన్నటువంటి యువ దంపతులు రాము,నవ్యలు ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలిచారు. మా తదనాన్ తరము మాదేహములో ఉన్నటువంటి అవయవాలను,నేత్రాలను, దానం చేయుటకు సిద్ధంగా ఉన్నాము అని ప్రతిజ్ఞ పత్రాలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ సిహెచ్ పుల్లారావుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఈజంట లాగే యువకులు ముందుకు వచ్చి తమ అవయవ దానాలను తమ తదనంతరం



చేసినట్లయితే చాలామందికి ప్రాణాలు నిలబెట్టమే గాక ఎంతోమందికి కంటి చూపును కూడా ప్రసాదించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితరాణి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి అధ్యక్షుడు డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకు అతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంతోపాటు క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలకే ఉందన్నారు. రెడ్డి సమాజంలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతిరోజు ఒక గంటపాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించాలని కోరారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ. ఒక లక్ష చెక్కును అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, మద్ది సైదిరెడ్డి, తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయపాల్‌రెడ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గోదల రంగారెడ్డి, నూకల సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి పాల్గొన్నారు.



## పిఆర్‌ఆర్ ఫౌండేషన్ సేవలు భేష్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: విద్య పేద విద్యార్థులకు అందించడం కోసం పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్‌లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థుల పరీక్షల నిమిత్తం వారికి సులభమైన రీతిలో అర్థమయ్యే విధంగా పరీక్షలకు తయారు చేయడం కోసం కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను సోమవారం వారు తమ క్యాంపు కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావును ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డి,ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు బొమ్మర బోయిన వెంకన్న పాల్గొన్నారు.

## పాలమిత్ర నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/నలగొండ టౌన్ : గోపాలమిత్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆ కమిటీ నూతన అధ్యక్షుడు కొప్పెర నాగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గొపాలమిత్ర కార్యాలయంలో గోపాలమిత్ర నూతన జిల్లా కార్యవర్గాన్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా కొప్పెర నాగయ్య,ఉపాధ్యక్షుడిగా మహేశ్వరం సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా పల్ల మహేష్ గౌడ్, కోశాధికారిగా కకునూరు వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షుడిగా పోలేపల్లి వెంకట్ రెడ్డిల ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా గోపాల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు.

## విద్యార్థుల ఉద్యమ ఫలితంగా లా ఫార్మసీ కాలేజీల ఏర్పాటు



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగాలా,ఫార్మసీ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో యూనివర్సిటీలో విద్యార్థులు స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్‌ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ ఇది పూర్తిగా విద్యార్థుల ఉద్యమాల ద్వారానే సాధ్యమైన చారిత్రక విజయం అని పేర్కొన్నారు.గత దశాబ్దాలుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో లా, ఫార్మసీ కాలేజీల కోసం విద్యార్థులు నిర్వహించిన ధర్నాలు, నిరసనలు, పోరాటాల ఫలితంగానే నేడు ఈ నిర్ణయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ మోహన్ శంకర్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

## చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/త్రిపురారం:పెద్ద దేవులపల్లిగ్రామానికి చెందిన పూల సైదులుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సిఫారసు తో రూ.16వేల చెక్కును ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబటి రాము,గ్రామ పార్టీ అధ్యక్షుడు గణేష్ మురళి,సాయి,యమునా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు,



## హెల్మెట్ ధరించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :ద్విచక్ర వాహనం నడిపే వారే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వన్ టౌన్ సిఐఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూచించారు.సోమవారం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణ ప్రజలు,వాహనదారులు ప్రతిరోజూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించి, అమూల్యమైన ప్రాణాలను కాపాడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లచ్చి రెడ్డి,సైదులు,ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి,వన్ టౌన్ సిబ్బంది, పట్టణ ప్రజలు,వాహన దారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిని పెంచుతుంది

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : విబిజీ రాంజీ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ కూలీలకు ఆర్థికపరంగా ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వికాసీత్ భారత్ ఉపాధి జీవికకు హామీ మిషన్ విబిజి రాంజీ బిల్లు పార్లమెంట్లో ఆమోదించబడిందని ఇది అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యానికి దోహదపడే విప్లవాత్మక ముందడుగు అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,సీనియర్ నాయకులు చంద్రశేఖర్,గోలి మసూదర్ రెడ్డి,శ్యాంసుందర్,బండార్ ప్రసాద్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పూర్వ విద్యార్థులు, స్నేహితులు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా తమ మిత్రుని మృతి చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగం సత్తయ్య, వీర అశోక్, ఆకుల శ్రీనివాస్, నారా లక్ష్మీ నారాయణ, వీర రామచంద్రం, పలుగుల రామచంద్రం, పలుగుల శ్రీనివాస్, పలుగుల గోపాల్, పెండెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రావుల జక్కయ్య తల్లి శరమ్మా కుటుంబానికి తుర్కపల్లికి చెందిన షాదుళ్ల టీమ్ సర్వీస్ ఆధ్వర్యంలో షాదుల్లా సోమవారం దశదినకర్మలకు 25 కిలోల బియ్యం, కిరాణా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, తలారి సాయి, నవీన్, బాలశంకర్, అసిఫ్, వంశీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/వేములపల్లి** : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో లబ్ధిదా రులకు అన్యాయం జరిగిందని పాలకూరీ సుమన్ సోమవారం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఊర్లో లేని వారిని, వివిధ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసుకునే వారిని ఎంపిక చేసి అర్హులకు అన్యాయం చేశారంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన వారిని గుర్తించి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

# కామ్రేడ్ శేఖరన్న పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

**ప్రజాపక్షం/దేవరకొండ**; నేటి విద్యార్థి లోకానికి విద్యార్థి ఉద్యమ నాయకుడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అమరజీవి బొడ్డుపల్లి శేఖర్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు అన్నారు. సోమవారం అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 24వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన స్మారక స్తూపం వద్ద ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అన్న స్మారక స్తూపం వద్ద వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అని విద్యార్థుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని అలుపెరుగని పోరాటం నిర్వహించిన వీరుడు కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ అని అన్నారు. ప్రభుత్వం




పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదుల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, డివిజన్ కార్యదర్శి శివకుమార్, జిల్లా నాయకులు శైలజ, వినయ్, దేవరకొండ, నేరేడుగొమ్ము, పిఏపల్లి మండల సమితి నాయకులు, వివిధ కళాశాలల అధ్యక్ష, కార్యదర్శులు భాను, సంతోష్, పుష్పలత, మణికంఠ,శివ, రామ్, వంశీ, చరణ్, శ్రీకాంత్, సిద్దు, ధనలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ప్రధానమంత్రి సురక్ష యోజన జీవనజ్యోతి బీమా సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన ను గ్రామ స్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ డి వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో సిఎఫ్ఎల్ బృందం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు సైబర్ క్రైమ్ లను గుర్తించి వాటికి దూరంగా ఉండాలనీ సూచించారు.గ్రామంలోని ప్రజలు ఎస్బిఐ ఇన్సూరెన్స్ చేసుకోవడం వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులకు పిఎంజెజే బివై పీఎం ఎస్బి య్ఐ, బీమా చెక్కులను బ్యాంక్ మేనేజర్ కె రమేష్, సర్పంచ్ సైదులు తో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్,సెక్రెటరీ నవీన్ రెడ్డి, సీఎస్‌పి నాగార్జున,ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు అనిల్ కుమార్,సైదులు ఉన్నారు.

# పైప్‌లైన్ రైట్ ఆఫ్‌వే పై ప్రజలకు అవగాహన

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఐవోసిఎల్ఎస్ ఈఆర్‌పిఎల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నెమ్మని గ్రామ పరిధిలోని పి ఎచ్ పి ఎల్ చైన్‌ఏజ్ 1169 వద్ద సోమవారం లెవల్3అత్యవసర ఆఫ్సైట్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు.పైప్‌లైన్ లీకేజ్ ప్రమాదం పెద్ద పూల్ ఫైర్‌గా మారినట్టుగా ఊహించిన సన్నివేశంతో ఈ డ్రిల్‌ను చేపట్టారు. డ్రిల్‌లో జిల్లా యంత్రాంగం,ఫైర్ సర్వీసు,పోలీస్ శాఖ,డిఎంఎచ్‌వో,ఆర్‌డబ్ల్యూఎస్ ఎంబి అధికారులతోపాటు మ్యూచువల్ ఎయిడ్ పార్టనర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఎంత త్వరగా స్పందిస్తాయి, ఫైర్‌ఫైటింగ్ పరికరాలు, ఎంవోఎస్ఆర్‌యు




వాహనం,ఫైర్ టెండర్లు,ఇన్ఫ్లేటబుల్ లైట్ టవర్ల వినియోగం,విభాగాల మధ్య సమన్వయాన్ని ఐవోసిఎల్ అధికారులు అంచనా వేశారు. మ్యూచువల్ ఎయిడ్ పార్టనర్లు, జిల్లా పరిపాలన,పోలీసు సిబ్బంది,ఫైర్ సర్వీసుల చురుకైన సహకారంతో మాక్ డ్రిల్ విజయవంతంగా ముగిసిందని ఐఓసిఎల్ అధికారులు ప్రకటించారు.

# సిఎం కప్ పోటీలు విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్** : సిఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ బిక్షంరాజు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సిఎం కప్ మండల సమావేశం సోమవారం నిర్వహించారు.గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలన్నారు. సిఎం కప్ ద్వారా యువ



తలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ఈ సమావేశంలో ఎంఇఒ కొనమంచిలి శ్రీనివాస్,మండల ఫిసికల్ డైరెక్టర్ సత్యనారాయణ,రిటైర్డ్ పిఈటి పసుపులేటి నర్సింహారావు పాల్గొన్నారు.



## ఆర్‌ఎంపి మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాధవరపు ఏడుకొండలు (చింతలపాలెం), ఉపాధ్యక్షులుగా బి నాగు నాయక్ (నక్కగూడెం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేంద్ర చారి (చింతలపాలెం), ప్రధాన కార్యదర్శిగా షేక్ మున్నాన్ (చింత్రియాల), సహాయ కార్యదర్శిగా షేక్ హసన్ (తమ్మవరం), ప్రచార కార్యదర్శిగా మునగ లింగరాజు (చింతలపాలెం), కోశాధికారిగా కందుకూరి రవికుమార్ (నెమలిపుర), గౌరవ అధ్యక్షులు ధర్మాచారి (దొండపాడు)లను ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు.

## యూనిఫామ్స్ అందించడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యూనిఫామ్స్ అందించడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుప్పిరెడ్డిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్ సోమమ్మ మనవడు విశ్రుద్ రాదే నందన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో కేక్‌ను కట్ చేసి యూనిఫామ్స్ వారు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలకు కావల్సిన ఆట వస్తువులను, పిల్లలు చదువుకోవడానికి చాట్స్ పందిరి మల్లేష్ అందిస్తాననడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, పంతంగి దశరథ, చింత వెంకన్న, కనుకు వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లు పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/దేవరకొండ**; దేవరకొండ మునిసిపల్ కార్యాలయం నందు 2వ మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి డిప్యూటి డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటి మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రమణారెడ్డి నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటి మరియు మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, తహాశీల్దార్ మధు సూధన్‌రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, రెవెన్యూ ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, మునిసిపల్ మేనేజర్ అర్చన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ

**ప్రజాపక్షం/నకిరేకల్** : శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం నకిరేకల్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసరాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు మిట్టపల్లి యాదగిరి, దేవరశెట్టి సత్యనారాయణ, పాలవరపు యాదగిరి, పారేపల్లి రంగయ్య, ఆకారం సత్యనారాయణ,పాలవరపు శాంత, పారేపల్లి లీలావతి, కందగట్ల మంగతాయి, గుడిపాటి సావిత్రమ్మ, పగిళ్ల సంధ్య పాల్గొన్నారు.

